## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476

క్విక్ టుడే QUICK TODAY తెలుగు దినపత్రిక



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక





క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 163 | సోమవారం | 09-03- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 163 | Sunday | 09-03- 2026 | Price: ₹3/- | Pages: 8 |






# త్రివర్ణం రికార్డు



టీ20 వరల్డ్ కప్‌లో మూడోసారి ట్రోఫీ

తొలి జట్టుగా భారత్ సరికొత్త చరిత్ర

ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తుగా ఓడించిన టీమిండియా

96 పరుగుల తేడాతో ఘన విజయం

**అహ్మదాబాద్, మార్చి8:**
అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఏకపక్షంగా జరిగిన పొట్టి ప్రపంచ కప్ ఫైనల్లో నెగ్గి వరుసగా రెండోసారి ఈ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ 20 వరల్డ్ కప్ చరిత్రలో టైటిల్ నిలబెట్టుకున్న తొలి జట్టుగా భారత్ నిలిచింది. 2007లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కాగా, ఇప్పటివరకూ విజేతగా నిలిచిన ఏ జట్టు కూడా తరువాత ఎడిషన్‌లో ట్రోఫీని దక్కించుకోలేదు. 2024లో

మిగతా 2లో



## కాలేజీ విద్యార్థినులకు ఈవీ స్కూటీలు

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు సరైన గుర్తింపు

మహిళల ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం

న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియా నగరాలతో పోటీ పడేలా మూసీ సుందరీకరణ

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో త్వరలోనే శుభవార్త

మహిళా దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**
ప్రతి మహిళా దినోత్సవం సందర్భంగా వేలాది మంది ఆడబిడ్డలను పిలిచి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం మన ఆనవాయితీ అని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో





## ఆగని దాడులు

ఇరాన్‌పై విరుచుకుపడిన ఇజ్రాయెల్-అమెరికా

ఇంధన నిల్వ కేంద్రాలపై దాడులు

ప్రమాదకర, విష రసాయనాలతో ఇరాన్

**టెహ్రాన్, మార్చి8:**
ఇరాన్ రాజధాని టెహ్రాన్ శివార్లలో, అల్బోర్జ్ ప్రావిన్స్‌లో ఉన్న నాలుగు భారీ ఇంధన నిల్వ కేంద్రాలు, ఒక డిస్ట్రిబ్యూషన్ కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ ఆదివారం దాడి చేశాయి. దీనితో పెట్రోలియం ఉత్పత్తులన్నీ అంటుకుని, భారీగా

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

సోమవారం 9 మార్చి 2026

quicktodaynews.com



తరువాయి పేజీ..

# త్రివర్ణం రికార్డు




రోహిత్ శర్మ సారథ్యంలో భారత జట్టు ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఉత్కంఠపోరులో విజయం సాధించి రెండోసారి పొట్టి ప్రపంచ కప్ సొంతం చేసుకుంది. తాజా విజయంలో టీ20 వరల్డ్ కప్ 3 సార్లు నెగ్గిన తొలి జట్టుగా భారత్ సరికొత్త చరిత్ర లిఖించింది. టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. టీమ్ ఇండియా మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 255/5 పరుగుల భారీ స్కోర్ చేసింది. టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలోనే ఇది అతిపెద్ద స్కోరు. భారత్ తరపున సంజూ శాంసన్ 46 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 89 పరుగులు చేశాడు. ఇక టోర్నమెంట్ మొత్తం విఫలమైన అభిషేక్ శర్మ కీలకమైన ఫైనల్లో ఫాంలోకి వచ్చాడు. కేవలం 21 బంతుల్లోనే 6 ఫోర్లు, 3 సి[...] పరుగులు చేశాడు. ఇషాన్ [...] ఫోర్లు, 4 సిక్సర్లు బాది 54 పరుగులు సాధించాడు. న్యూజిలాండ్ తరపున జేమ్స్ నీషమ్ ఒకే ఓవర్లో 3 వికెట్లు పడగొట్టాడు. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇండియాకు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ కలిసి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 43 బంతుల్లోనే 98 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పవర్ ప్లే 6 ఓవర్లలో 92 పరుగులు చేసి హయ్యస్ట్ స్కోరు చేసిన జట్టుగా భారత్ నిలిచింది. మరోవైపు 18 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ నాకౌట్ మ్యాచులోల ఫాస్టెస్ట్ హాఫ్ సెంరీ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. జాకబ్ బెథెల్, ఫిన్ అలెన్ 19 బంతుల్లో హాఫ్ సెంచరీ రికార్డును బద్దలుకొట్టాడు. ఆ తర్వాత భారత బ్యాటర్లు వెనక్కి తిరిగి చూడలేదు. అనంతరం జట్టు రెండో వికెట్ 203 పరుగుల స్కోరు వద్ద పడింది. 89 పరుగులు చేసిన సంజూ శాంసన్ అవుట్ అయ్యాడు. సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ రెండో వికెట్‌కు 48 బంతుల్లో 105 పరుగులు జోడించారు. ఆ తర్వాత పరుగుల వేగం కొంత తగ్గింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. హార్దిక్ పాండ్యా కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. 13 బంతుల్లో 18 పరుగులు చేశాడు. కానీ చివర్లో శివమ్ దూబే అద్భుతం చేస్తూ కేవలం 8 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లు బాదుతూ 28 పరుగులు సాధించాడు. తర్వాత న్యూజిలాండ్ బ్యాటింగ్‌లో ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (54) హాఫ్ సెంచరీ చేయగా, తరువాత కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (35 బంతుల్లో 43) వికెట్ పడకుండా ఆచితూచి ఆడాడు. భారత బౌలర్లలో పేసర్ జస్ప్రీత్ బుమ్రా వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్ 3 వికెట్లు, వరుణ్ చక్రవర్తి, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ తీశారు. అభిషేక్ శర్మ జాకబ్ డఫీ (3)ను ఔట్ చేయడంతో 19 ఓవర్లలో 159 పరుగులకే కివీస్ కథ ముగిసింది.







# ఆగని దాడులు



పేలుళ్లు, మంటలు చెలరేగాయి. సమీప ప్రాంతాలన్నీ నల్లటి విషవాయువులతో నిండిపోయాయి. ఈ ఘటనలో ఆరుగురు మరణించారని, 21 మంది గాయపడ్డారని ఇరాన్ వార్తా సంస్థ టాస్నిమ్ వెల్లడించింది. కాగా ''యుద్ధంలో ఇదొక ప్రమాదకరమైన పరిణామం. ఇంధన కేంద్రాలపై దాడితో ప్రమాదకర, విషపూర్తి రసాయనాలు వెలువడుతున్నాయి. సాధారణ ప్రజలు వాటిని పీల్చుకోవాల్సి వస్తోంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది తీవ్రమైన యుద్ధనేరం కిందకే వస్తుంది'' అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి పేర్కొన్నారు. ఇరాన్ మిలటరీ వ్యవస్థలకు ఇంధనాన్ని సరఫరా చేస్తున్నందునే ఆయిల్ డిపోలపై దాడి చేశామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. కాగా, ఇంధన కేంద్రాలపై దాడుల నేపథ్యంలో.. ఇరాన్ ప్రభుత్వం ప్రజలకు అందించే ఇంధన కోటాను వారానికి 30 లీటర్ల నుంచి 20 లీటర్లకు తగ్గించింది. టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ స్పేస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ అంతరిక్ష సంస్థకు చెందిన పరిశోధన, కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఈ కార్యాలయంలోనే ఉన్నాయని.. ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఇరాన్ ప్రయోగించిన ఖయ్యామ్ ఉపగ్రహ నియంత్రణ విభాగం కూడా ఇందులోనే ఉందని పేర్కొంది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ఎయిర్‌పోర్టులో ఎఫ్–14 యుద్ధ విమానాలను, క్షిపణి రక్షణ వ్యవస్థను ధ్వంసం చేశామని వెల్లడించింది. నార్వేలోని అమెరికా ఎంబసీ వద్ద ఆదివారం పేలుడు సంభవించింది. అయితే ఈ పేలుడుతో పెద్దగా నష్టమేమీ జరగలేదని, ఎవరికీ గాయాలు కాలేదని నార్వే వెల్లడించింది. పేలుడుకు పాల్పడినవారి కోసం గాలిస్తున్నట్టు తెలిపింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎంబసీలపై ఇరాన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో నార్వేలో పేలుడు చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌కు మద్దతుగా రంగంలోకి దిగిన హెజ్బొల్లా తీవ్రవాద సంస్థను అణచివేసేందుకు ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడులు చేస్తోంది. లెబనాన్‌లోని 20 పట్టణాల్లో క్షిపణులు, యుద్ధ విమానాలతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్‌లో మృతుల సంఖ్య 394కు పెరిగిందని, అందులో 83 మంది పిల్లలు ఉన్నారని లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఇరాన్‌వ్యాప్తంగా 10 వేల పౌర ఆవాసాలు ధ్వంసమయ్యాయని రెడ్ క్రిసెంట్ సొసైటీ తెలిపింది. ఇరాన్ దాడుల్లో 1,929 మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఇజ్రాయెల్ ఆరోగ్య శాఖ ఆదివారం వెల్లడించింది.

## కాలేజీ విద్యార్థినులకు

# ఈవీ స్కూటీలు

పేర్కొన్నారు. ఆదివారం ప్రజా భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మహిళలు సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ పార్టీలో వారికి ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా ఆయన వివరించారు. దేశంలో రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులుగా మహిళలకు అన్ని ఉన్నత పదవులను కాంగ్రెస్ పార్టీయే ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఉక్కు మహిళ సోనియా గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అందుకే రాష్ట్రంలో మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకుందని తెలిపారు. మహిళా అధికారుల సమర్థతపై నమ్మకంతో కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ అవకాశం వచ్చినా వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లాంటి కీలక జిల్లాకు మహిళా కలెక్టర్ ఉండటం, ఎస్ఐబీలో ఒక మహిళా అధికారి 700 మంది మావోయిస్టులు లొంగిపోయేలా పనిచేయడం వారి నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. అవకాశం ఇచ్చినప్పుడు వారి సమర్థత బయటకు వస్తుందని, ఈ ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. మహిళల ఆర్థిక పురోభివృద్ధి కోసం ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం





కల్పించామని, మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా 1000 బస్సులకు వారిని యజమానులను చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళలను 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల యజమానులను చేయడంతో పాటు, వారు ఉత్పత్తి చేసే వస్తువుల విక్రయం కోసం అమెజాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. మహిళల్లోని నైపుణ్యాన్ని గుర్తించి అండగా ఉండటం కోసం హైటెక్ సిటీ పక్కనే 1000 కోట్ల విలువైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. స్థానిక ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. నగర అభివృద్ధితో పాటు మూసీ ప్రక్షాళనపై రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియా నగరాలతో పోటీ పడేలా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం. అందుకోసం గ్లోబల్ సమ్మిట్ ద్వారా అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానిస్తున్నాం. కాలుష్య నివారణలో భాగంగా 2500 ఆర్టీసీ డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించి, వాటి స్థానంలో ఈవీ బస్సులను తీసుకువస్తున్నాం. కాలేజీ విద్యార్థినులకు ఈవీ స్కూటీలు అందించబోతున్నాం. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని, బాధితులకు 7 ఎకరాల భూమి కేటాయించి అపార్ట్‌మెంట్‌లు కట్టించి ఇస్తామని' స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో త్వరలోనే శుభవార్త చెబుతామని సీఎం హామీ ఇచ్చారు. చట్టపరమైన ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని, ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టుల కోసం ఒక మంచి కాలనీని డిజైన్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలపై ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టుల ముసుగులో అక్రమాలకు పాల్పడే వారిని అరికట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 9 మార్చి 2026
quicktodaynews.com




## వివేకానంద విద్యాపీఠ్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఉప్పల్, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**



వివేకానంద విద్యాపీఠ్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో సంతోషకరమైన వాతావరణంలో జరిగింది. మొదటగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించి, రాబోయే ఎస్.ఎస్.సి బోర్డు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగంతో మాట్లాడారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. మహిళల పాత్ర సమాజంలో ఎంతో గొప్పదని, వారి సేవలను గౌరవించాల్సిన అవసరం ఉందని ప్రసంగాల్లో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఉత్సాహ భరితంగా నిర్వహించారు. చివరగా అందరికీ భోజన విందు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ వేడుక పాఠశాల కుటుంబంలో సంతోషం, ఐక్యతను మరింత పెంచింది.

## ప్రైవేట్ టీచర్ల నుండి వృత్తిపన్ను వసూలు చేయాలనడం తగదు

**జీవో నం.610, 497లను రద్దు చేయాలి**

**తొర్రూరు, మార్చి 08(క్విక్ టుడే న్యూస్):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల నుండి కూడా వృత్తిపన్ను (ప్రొఫెషనల్ టాక్స్) వసూలు చేయాలని నిర్ణయించి, సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు స్ట్రిక్ట్ గా ఆదేశించడం తగదని, ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఇందుకు సంబంధించిన జీవో నం. 610, 497లను వెంటనే ఉపసంహరించుకోవాలని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం నాడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన మాట్లాడుతూ చదివిన చదువుకు సరియైన పనిలేక 12నెలల వేతనం కూడా రాకపోయినా కుటుంబ పోషణ కోసం చాలీచాలని జీతాలతో ప్రైవేటు స్కూల్లల్లో, కాలేజీల్లో పనిచేసే ప్రైవేటు టీచర్ల నుండి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించడం చాలా విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేట్ టీచర్లు ఏఏ విద్యా సంస్థల్లో ఎంతకాలం పనిచేస్తారో, ముందు ముందు అసలు టీచింగ్ వృత్తిలో కొనసాగుతారో లేదో, భవిష్యత్తులో మరేదైనా వృత్తిలోకి మారుతారో ఏమో అనే ఒక స్పష్టత లేని ప్రైవేటు టీచర్లు పరిస్థితులను బట్టి, సందర్భాలను బట్టి, అవసరాలను బట్టి చేస్తున్న పనికి వారిని వృత్తి పన్ను కట్టాలనడం భావ్యం కాదని ఆయన అన్నారు. ప్రస్తుతం స్కూల్లల్లో, కాలేజీల్లో పనిచేసే సిబ్బంది విషయంలో కూడా అస్పష్టత ఉండవచ్చని, ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వానికి ఇచ్చిన సిబ్బంది వివరాలలో క్లారిటీ ఉండొచ్చు ఉండకపోవచ్చని, ఒక సంస్థలో ఎన్రోల్ అయిన ఎంప్లాయీ అదే సంస్థలో ఉండొచ్చు ఉండకపోవచ్చని, అసలు టీచింగ్ వృత్తిలోనే ఉండకపోవచ్చని ఇలా సమాచారం సరిగా లేని విషయంలో ప్రైవేటు టీచర్లను ఇబ్బందులపాలు చేయొద్దని ఆయన హితవు పలికారు.అసలు వృత్తి పన్ను కట్టాలంటే కార్మిక చట్టం, ప్రాథమిక హక్కు ప్రకారంగా, ఆ వృత్తి చేస్తున్నట్లుగా ప్రభుత్వం నుండి ఒక గుర్తింపు,నియమ నిబంధనలతో నియామక పత్రం ఉన్నప్పుడే ఏ పన్నైనా వసూలు చేయడానికి అవకాశం ఉంటుందని, అలా లేనప్పుడు ఈ రూల్ ఆచరణలో సాధ్యం కాదని, మిస్ యూజ్ అయి అసలే చాలీచాలని తక్కువ వేతనాలతో ప్రస్తుతం పనిచేసే ప్రైవేటు టీచర్లకు అన్యాయం జరగవచ్చని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఈ రూల్ ను రద్దు చేసి తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని దొనికెన ప్రభుత్వాన్ని కోరారు.

## పీవీ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**పినపాక ఆర్ సీ మార్చి 8, (క్విక్ టు డే న్యూస్).**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మణుగూరు పీవీ కాలనికి చెందిన గోల్డెన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగస్తుల అతివ లు,ఆటవిడుపుతో సరదాగా గడిపారు.మొదట అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా స్నేహపూర్వక క్రీడా పోటీలు నిర్వహించగా,మహిళలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.కార్యక్రమంలో శనిగరపు నీలా.రావూరి అను.కే రామదేవి.మేకల మాదవి. ఉమాదేవి, బొమ్మనా ఉమా. లక్ష్మి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బాటలో సిద్ధార్థ పాఠశాల అడుగులు

## విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త వెలుగులు

**మహిళా దినోత్సవ వేడుకలతో కళకళ లాడిన సిద్ధార్థ పాఠశాల**

**పదో తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు**




**పాలకుర్తి మార్చి8 (క్విక్ టు డే న్యూస్ ):**

పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నూతన అధికారిక వెబ్‌సైట్‌ను ఆవిష్కరించడంతో పాటు పదో తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులతో కలిసి పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను విద్యా వ్యవస్థలో భాగం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై విద్యార్థుల ప్రగతి నివేదికలు, పాఠశాల కార్యకలాపాలు, ముఖ్య ప్రకటనలను తల్లిదండ్రులకు వెబ్‌సైట్ ద్వారా నేరుగా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా సిద్ధార్థ విద్యాలయం ఎంతో మంది విద్యార్థులకు ఉత్తమ విద్య అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తికి నీరాజనం పలికారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళా ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన అతిథులతో పాటు పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అలాగే వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో వారికి దిశానిర్దేశం చేశారు. క్రమశిక్షణతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ పాల్గొన్నారు. అతిథులుగా పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్, పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే దర్దెపల్లి గ్రామ సర్పంచ్ గణపురం రేణుక సురేష్, మేకల తండా గ్రామ సర్పంచ్ లకావత్ స్వర్ణ సుధాకర్, రాఘవపురం గ్రామ సర్పంచ్ నల్ల పద్మ నాగిరెడ్డి, గూడూరు గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య, కొండాపురం గ్రామ సర్పంచ్ గడ్డం కిరణ్, బొమ్మెర గ్రామ సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ బల్లకారి యాకయ్యతో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు మామిండ్ల కవిత, శోభన్ బాబు, కామారపు సునీల్, కమ్మగాని సుధాకర్ గౌడ్, కత్తి దస్తగిరి ముదిరాజ్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, జలగం మమత నరేష్, దాసరి మధు ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.







# నిరుపేదల చిన్నారులకి వస్త్రాలు అందజేత

**మానవత్వాన్ని చాటుకున్నా వైట్ అండ్ వైట్ షోరూం యజమాని గజ్జి మధు**

**జనగామ, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ వైట్ అండ్ వైట్ క్లాత్ షోరూం యజమాని గజ్జి మధు మానవత దృక్పథంతో జనగామ పట్టణంలో నివసిస్తున్న గుడిసెవాసుల నిరుపేదల ప్రజల చిన్నారులకి వస్త్రాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో గజ్జి మధు అమ్మ ఫౌండేషన్ అన్న సమర్పణ కార్యక్రమానికి ఓమ్ని వెహికల్ ని మరియు నిత్యవసర సరుకులు బియ్యం గుడిసె వాసుల పిల్లలకి వస్త్రాలను అందించడం వారి స్నేహితులతో కూడా అమ్మ క్యాంటీన్ కు గిన్నెలు కూడా ఇతరాంతర సహాయ సహకారాలు అందించడం జరిగింది నిరంతరం ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మహా అన్న సమర్పణ కార్యక్రమానికి నిరంతరం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారని ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మేము మీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో ప్రజలు యువత కలిసికట్టుగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడా రవి బింగి నరసింహులు గుగులోతు ప్రభాకర్ కోడం నవీన్ మణి లకన్ సింగ్ ఎండి అఫ్రోజ్ , కొయ్యాడ విశ్వ చిన్న తదితరులు పాల్గొన్నారు.










## కౌండిన్య క్వీన్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు

**జనగామ, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యశ్వంతపురం ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణం వద్ద ఫంక్షన్ హాల్ లో కౌండిన్య క్వీన్స్ గౌడ మహిళల ఆధ్వర్యంలో దూడల శోభారాణి, కుర్రెముల మాధవి,బైరగోని సుజాత,దూడల సబిత, దూపటి రాజేశ్వరి మాజీ ఎంపీపీ, సుంకరి భారతమ్మ,బత్తిని సరిత, గునిగంటి వెన్నెల, అలివేలు మంగ, రామలీల, రజిత,దూసరి కవిత,విజయ లక్ష్మి, హరిత, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని మహిళ దినోత్సవ స్ఫూర్తితో మహిళలందరూ వారి హక్కుల కోసం నిలబడాలని సమాజంలో మహిళలు ఉద్యోగ, వ్యాపార, రాజకీయ అన్ని రంగాల్లో రాణించుటకు కృషి చేయాలని కోరారు. తదనంతరం 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపిని ఆత్మీయ సత్కారం చేశారు.

## దుర్గమ్మ ఆలయంలో ప్రాణప్రతిష్ఠ



**జనగామ, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా కేంద్రంలోని రెండవ వార్డు బతుకమ్మకుంటలో ఉన్న విజయదుర్గమ్మ ఆలయంలో శివలింగం, గణపతి, సుబ్రహ్మణ్యం స్వామివారి విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ములుగు రాజలింగ ఆరాధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు పిట్టల సత్యం, ప్రధాన కార్యదర్శి వాంకుడోతు అనిత, బీజేపీ జనగామ జిల్లా పట్టణ కార్యదర్శి చిలుకు శ్రీనివాస్, దూసరి శివకృష్ణ, జనగామ జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు చుంచు శ్రీకాంత్ తో పాటు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 9 మార్చి 2026 quicktodaynews.com





# ఆలయాల మీద పేడచల్లిన వారి పై చర్యలు తీసుకోవాలి

**యాదవ సంఘం యూత్ సభ్యులు డిమాండ్**

**జనగామ, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**





జనగామ జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో గల మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ దేవాలయాల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయాలపై పేడచల్లిన వారి పైన చర్యలు తీసుకోవాలని యాదవ సంఘం యూత్ సభ్యులు డిమాండ్ చేశారు. ఇంకొకసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వెంటనే చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని దేవాలయం చుట్టూ భద్రత ఏర్పాటు చేయాలని గత 30సంవత్సరాలుగా ఉన్న దేవాలయం కు భద్రత లేదు ఇక్కడ కూర్చొని మందు తాగడం మాంసం తినడం చేస్తున్నారు.
వెంటనే సంఘం పెద్ద మనుషులు స్పందించాలని ఇవ్వాళ దేవాలయం మీద వేసిన పేడ మాపైన వేసినట్టు ఉంది అన్నారు, దీని చుట్టూ చెట్లు నాటి కాపాడుకుంటున్న దేవాలయాన్ని కాపాడుకొనే బాధ్యత మన అందరిది కావున ఇక్కడ ఎవ్వరైనా అసంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని తెలిపారు ఎంతోమంది గొర్ల కాపారులు సేదతీరుతారు అని తెలిపారు,కొమురవెల్లి దేవాలయం తర్వాత ఇక్కడ ప్రతి సంవత్సరం పట్నాలు వేసి పెద్ద జాతర చేస్తారు.

# మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి**

**తొర్రూరు మార్చి 08(క్విక్ టుడే న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాలో అభివృద్ధి చెందడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల







ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హై స్కూల్, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. పాఠశాలల కరస్పాండెంట్లు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, తాళ్లపెల్లి రమేష్ గౌడ్ల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళల పేరిట ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వంటి హామీలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మహిళల సాధికారత కోసం మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే స్కూల్ యూనిఫారాలు కుట్టే బాధ్యత, అమ్మ పాఠశాలల పనులు కూడా మహిళా సంఘాలకు కేటాయించామని వివరించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంజి విజయపాల్ రెడ్డి,పాఠశాలల డైరెక్టర్లు రేగురి వెంకన్న, కె.వి.రెడ్డి, ఎర్ర సంపత్, ప్రిన్సిపల్స్ నాగేశ్వర్, నాగరాజు, వేణుమాధవ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం

**315 కేవీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**



**పీర్జాదిగూడ, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి, ధరణి కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. కాలనీ వాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పాత ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త 315 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, రీప్లేస్మెంట్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. కాలనీలో ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలను గమనించి, వెనువెంటనే స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా కాలనీలో లో-వోల్టేజ్ సమస్యలు తొలగి, నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మనిరాం నాయక్,ధరణి కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ చింతం,జనరల్ సెక్రటరీ. భీమిడి శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్ నాయక్,అసోసియేషన్ సభ్యులు సరిత, కృష్ణ రెడ్డి, జయశ్రీ రెడ్డి, శ్రీనివాస్, శ్రవణ్, యాదవ రెడ్డి, తిరుమల్ రెడ్డి, యాదగిరి మరియు కాలనీ వాసులు మరియు విద్యుత్ శాఖ అధికారులు ఏఈ ప్రదీప్ మరియు వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ కృషి

**మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్**

**జనగామ, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు బడికే ఇందిరా అధ్యక్షతన ఆధ్వర్యంలో జనగామ జిల్లా లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో మహిళా నాయకత్వం బలోపేతం అవుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.



ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమానికి స్టేట్ జనరల్ సెక్రెటరీ కావ్య శ్రీరెడ్డి శ్రీలత రెడ్డి స్టేట్ సెక్రటరీ కళ్యాణి మున్సిపల్ కౌన్సిలర్లు అండాలు సుమలత జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం జిల్లా సెక్రెటరీ పద్మ టౌన్ అధ్యక్షురాలు శ్రీలత మండల అధ్యక్షులు మాలతి భాగ్యలక్ష్మి శోభ మనమ్మ వార్డు అధ్యక్షులు భాగ్య నవనీత నవ్య శ్రీ కోమలత లక్ష్మి కళమ్మ అరుణ వీరమ్మ మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ టీకాతో బాలికలకు భరోసా

**ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు**

**తొర్రూరు మార్చి 08(క్విక్ టుడే న్యూస్)**



హెచ్‌పీవీ టీకాతో బాలికల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 14–15 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 18 మంది బాలికలకు టీకాలు వేశారు. టీకా తీసుకున్న బాలికలకు వైద్యులు ముత్యాల గొలుసులు బహుకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యులను డాక్టర్ సుగుణాకర్ రాజు, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ హెచ్‌పీవీ టీకా



ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో అందుబాటులో ఉందన్నారు. వయస్సును బట్టి రెండు లేదా మూడు డోసులుగా ఇచ్చే ఈ టీకా ఒక్క డోసుకు సుమారు రూ.3 వేలకుపైగా ఖర్చవుతుందని, దీంతో పేదలు స్వీకరించేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా అందించడంతో ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు.యుక్త వయసు బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నందనాదేవి, వైద్యులు ప్రియాంక, మీరాజ్, శంకర్, మానసతో పాటు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల సాధన కోసం పోరాడాలి

**ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు ఆలకుంట్ల దుర్గమ్మ**




**తొర్రూరు మార్చి 08(క్విక్ టుడే న్యూస్)**

మహిళలపై వేధింపులను అరికట్టాలని, మహిళల హక్కుల సాధన కోసం పోరాటాలే మార్గమని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు ఆలకుంట్ల దుర్గమ్మ పేర్కొన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దుర్గమ్మ మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నప్పటికీ పలు రంగాల్లో వారికి సమాన పనికి సమాన వేతనం అందడం లేదన్నారు. మహిళల శ్రమ పురుషులతో పోల్చితే మూడింట రెండు వంతులు ఉన్నప్పటికీ వారికి ఆదాయంలో కేవలం 10 శాతం మాత్రమే వాటా దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమించే కార్మిక మహిళలకు ఉద్యోగ భద్రత లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రాత్రి వేళల్లో కూడా మహిళలు పనిచేసే విధంగా లేబర్ కోడ్‌లో నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. మహిళల హక్కులను హరించే విధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళా లోకం ఐక్యంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మమత, శారద, యాకలక్ష్మి, సూర వెంకటమ్మ, పద్మ, శిరీష, ఇంద్రమ్మ, ఉప్పలమ్మ, కళమ్మ, సాయమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్**

**తొర్రూరు మార్చి 08(క్విక్ టుడే న్యూస్)**


ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్న మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ పిలుపు నిచ్చారు. హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని గుర్తుచేశారు. పలు విభాగాల్లో మహిళలు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ నాయకత్వాన్ని చూపే స్థాయికి ఎదిగారని కొనియాడారు. మహిళలు ఇంటిని చక్కదిద్దుకుంటూనే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళ అన్ని విధాలుగా ఆలోచించి ముందడుగు వేయాలని, దాంతో మంచి ఫలితాలు సాధించడం సులభమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, వెంకటాపురం సేవ ట్రస్ట్ నిర్వాహకులు కొండ యాకన్న గౌడ్, వీరస్వామి ప్రవీణ్ యాకయ్యతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు స్రవంతి, రేణుక, సుజాత, సంధ్య, లక్ష్మి, ధనలక్ష్మి, గిరిజ, రజిత, అనంతలక్ష్మి, శ్రావణి, కవిత, ఉష, మమత, దేవేంద్ర, మదన తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 9 మార్చి 2026 quicktodaynews.com







## బాలికల ఆరోగ్య రక్షణకు

# హెచ్‌పీవీ టీకా కీలకం

### మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో బాలికల ఆరోగ్య రక్షణకు కీలకమైన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం మల్కాజ్గిరి ఏరియా హాస్పిటల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, బాలికలలో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి హెచ్‌పీవీ టీకా అత్యంత ప్రభావవంతమైనదని తెలిపారు. 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను వేయించుకోవాలని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలను సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకురావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా డా. సి. ఉమా గౌరి మాట్లాడుతూ హెచ్‌పీవీ టీకా కార్యక్రమం డీఎంఈ, టీవీవీపీ ఆధ్వర్యంలోని వైద్య సంస్థలలో మాత్రమే నిర్వహించబడుతుందని, ప్రతి పని దినంలో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ టీకా సేవలు జీజీహెచ్ కుత్బుల్లాపూర్ / ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి, సీహెచ్‌సీ మెద్చల్ మరియు సీహెచ్‌సీ ఘట్‌కేసర్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని, 14 సంవత్సరాల బాలికలు మాత్రమే ఈ టీకా కార్యక్రమానికి అర్హులని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. వి. కౌశిక్ గారు మాట్లాడుతూ, ఈరోజు మొత్తం 72 మంది బాలికలకు HPV టీకా ఇవ్వబడిందని తెలిపారు. అందులో GGH కుత్బుల్లాపూర్ / ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి వద్ద 42 మంది, సీహెచ్‌సీ మెద్చల్ వద్ద 20 మంది, సీహెచ్‌సీ ఘట్‌కేసర్ వద్ద 10 మంది బాలికలు టీకా పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మల్కాజ్గిరి డివిజన్ డా. ఎం. లావణ్య, ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్ డా. వి. కౌశిక్, జీజీహెచ్ కుత్బుల్లాపూర్ సూపరింటెండెంట్ డా. జి. రాధ గారు, సిఎస్ ఆర్ఎంఓ డా. సాయి శోభ గారు, డిసిఎస్ ఆర్ఎంఓ డా. పల్లవి గారు, పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డా. రాధ కిషన్ గారు, ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి డీసీహెచ్ డా. సునీత గారు, సీహెచ్‌సీ షామీర్‌పేట్ సూపరింటెండెంట్ డా. శివ కిరణ్ గారు, పిహెచ్‌సీ మల్కాజ్గిరి మెడికల్ ఆఫీసర్లు డా. సుష్మ, డా. మధురి, యూపిహెచ్‌సీ ఏకలవ్యనగర్ మెడికల్ ఆఫీసర్ డా. రాధ పాల్గొన్నారు.

## తల్లివడి కేంద్రాలు, మహిళా కియోస్కులు ప్రారంభం



**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో బాలింతలు తమ శిశువులకు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన “తల్లివడి కేంద్రాలు, మహిళా కియోస్కులు” ఆదివారం ప్రారంభించారు. జిల్లాలోని మేడ్చల్ బస్ స్టాండ్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్, నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఈ తల్లివడి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజా ప్రదేశాలలో బాలింతలు తమ శిశువులకు గోప్యతతో, సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడ నున్నాయి. ఈ సందర్భంగా మేడ్చల్ బస్ స్టాండ్ వద్ద అదనపు కలెక్టర్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ వద్ద డీఎల్ఎస్ఎ సెక్రెటరీ, నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఎస్సీపీసీఆర్ మెంబర్ ఈ తల్లివడి కేంద్రాలను ప్రారంభించారు. మహిళలు, శిశువుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రాల ద్వారా బాలింతలు, చిన్నపిల్లల తల్లులకు ఎంతో ఉపయోగకరమైన సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా రైతులకు ప్రోత్సాహం

**యాంత్రీకరణ పథకంలో మహిళా రైతులకే పెద్ద పీట**

**మహిళలకే డ్రోన్ లు అందిస్తాం**

**వ్యవసాయం, రైతాంగ సంక్షేమమే ఊపిరిగా పని చేస్తున్నాం**

**మంత్రులు తుమ్మల,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,సీతక్క**

**పీజేటీఏయూలో ఘనంగా ప్రారంభమైన మెగా రైతు మేళా**

**రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా రైతులు**

**30 మంది మహిళా రైతులకి, ఆరుగురు వ్యవసాయ పాత్రికేయులకు అవార్డులు**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డి నేత్రత్వం లోని తమ ప్రభుత్వం వ్యవసాయం, రైతాంగ సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పని చేస్తోందని, ప్రపంచంలోనే తెలంగాణా రైతుని తలెత్తుకుని నిలబడేలా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణం లో రెండు రోజుల పాటు జరగనున్న మెగా రైతు మేళా కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీజేటీఏయూ,కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖలు సంయుక్తం నిర్వహిస్తున్న ఈ మేళా ఆదివారం ప్రారంభమైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, 2026 ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం గా ఐక్య రాజ్యసమితి ప్రకటించిన నేపథ్యం లో ఈ మేళాని ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలలనుంచి పెద్ద సంఖ్యలో రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ రంగ నిపుణులు, వ్యవసాయ విద్యార్థులు మేళాకి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశం లో ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తర్వాత తమ నేత రాహుల్ గాంధీ అలోచనకనుగుణంగా సుమారు 25 లక్షల మందికి సుమారు రూ. 21 వేల కోట్లు రుణ మాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం లో ఆగిపోయిన రాయితీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల్ని పునరుద్ధరించి ప్రారంభిస్తున్నామని తుమ్మల వివరించారు. రూ. 500 కోట్లతో పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో మహిళా రైతులకే పెద్ద పీటవేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మహిళలకే డ్రోన్ లు అందిస్తామని, పంటమార్పిడి, సహజ వ్యవసాయ విధానాలని విరివిగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పాం పరిశ్రమని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రాగానే మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతు వేదికల ద్వారా రైతులకి అధునాతన టెక్నాలజీలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. అధునాతన నైపుణ్యాలు, టెక్నాలజీలని ఉపయోగించుకొని ప్రజల అవసరాలకి సరిపడా అహారధాన్యాలని రైతులు పండించాలని రాష్ట్ర ఐ.టీ,పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. అలాగే, భూసార పరిరక్షణ, పంటల వైవిధ్యీకరణల పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రపంచం లో ఎక్కడ యుద్ధం జరిగినా మన పైన కూడా ప్రభావం పడుతున్న విషయాన్ని గమనించి ఆహారధాన్యాల విషయం లో స్వావలంబన సాధించాలన్నారు. మెగా రైతు మేళా నిర్వహిస్తున్నందుకు జయశంకర్ యూనివర్సిటీని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. రైతులకు ఉపయోగపడే స్టాళ్లను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించిందన్నారు. అందరికీ అత్యంత అవసరమైనది ఆహారమని అది అందరికీ అందుబాటులో ఉండాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగాలన్నారు. ఆహార ఉత్పత్తిలో మహిళలది ప్రధాన పాత్ర అని, 60 నుంచి 80 శాతం మంది మహిళలు వ్యవసాయంలో పనిచేస్తున్నారని సీతక్క అన్నారు. రైతాంగ సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం అసమాన కృషి చేస్తున్నదని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరక్టర్ జనరల్ ఎం.ఎల్.జాట్ అన్నారు.కొత్త టెక్నాలజీలని రైతాంగానికి అందుబాటులోకి తీసుకొనిరావడం లో తెలంగాణా ఇతర రాష్ట్రాలకి మార్గదర్శకం గా ఉందన్నారు.స్వయాన రైతే వ్యవసాయ శాఖ మంత్రి గా ఉండటం ప్రశంసనీయమని జాట్ అన్నారు. ఆయిల్ పాం లో తెలంగాణా అద్భుత ప్రగతి సాధిస్తోందని ఇది మారుతున్న పంటల సరళికి మంచి రుజువన్నారు. భారతదేశ వ్యవసాయ రంగం లో మహిళల వాటా సుమారు 58 శాతం అని పీ జే టీ ఏ యూ ఉప కులపతి అల్దాస్ జానయ్య అన్నారు. తమ విశ్వవిద్యాలయం లో బోధన సిబ్బంది లో 50 శాతం మహిళలున్నారని,వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులలో 70 శాతం అమ్మాయేలనని జానయ్య వివరించారు. కోటి మంది మహిళలని కోటేశ్వరులని చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధన లో మహిళా రైతుల పాత్ర కీలకమన్నారు. ఈ దిశగా మహిళా రైతులకి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలని నిర్వహించ నున్నట్లు జానయ్య తెలిపారు. ఈ సందర్భంగా 30 మంది మహిళా రైతులకి, ఆరుగురు వ్యవసాయ పాత్రికేయులకి మంత్రులు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మీన్ బాషా,శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి. ప్రకాష్ గౌడ్, కోరమాండల్ ఎం. డి. శంకర సుబ్రహ్మణ్యం, ఐకార్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.




# కిషోర్ రెడ్డిపై విమర్శలు చేస్తే సహించం

**మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం**

**తొర్రూరు మార్చి 08(క్విక్ టుడే న్యూస్)**



సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన కిషోర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని ఆయన అనుచరులు హెచ్చరించారు.కిషోర్ రెడ్డి గత మూడు దశాబ్దాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అలాంటి నాయకుడిపై కొందరు అనవసర విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మడిపల్లి గ్రామ సర్పంచ్ రామలింగం మాట్లాడుతూ.. కిషోర్ రెడ్డి 30 సంవత్సరాలుగా ప్రజల సేవలో నిమగ్నమై ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం,రాజకీయ అనుభవం, సేవా దృక్పథం కారణంగా ప్రత్యేకమైన స్థానం ఏర్పడిందని తెలిపారు.అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని ఆరోపించారు.రాజకీయాల్లోకి కొత్తగా వచ్చి కిషోర్ రెడ్డితో కలిసి పనిచేసి రాజకీయాలు నేర్చుకున్నవారే ఇప్పుడు ఆయనపై విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒక నాయకుడిగా ఎదగాలంటే ప్రజా సేవా దృక్పథం ఉండాలని, కానీ కొందరు వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం సీనియర్ నాయకులపై విమర్శలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కిషోర్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తే సహించబోమని హెచ్చరించారు.మా నాయకుడిపై ఎవరైనా అనవసర విమర్శలు చేస్తే రాజకీయంగా తగిన విధంగా సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎవరు నిజంగా పనిచేస్తున్నారు,ఎవరు రాజకీయ లాభాల కోసం మాట్లాడుతున్నారు అన్నది బాగా తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడిని విమర్శించడం కంటే ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం మంచిదని సూచించారు.కిషోర్ రెడ్డి ప్రజల మధ్య ఉండే నాయకుడని, ప్రజల మద్దతు ఆయనకు ఎప్పుడూ ఉంటుందని అన్నారు.కిషోర్ రెడ్డి గురించి అసత్య ప్రచారం చేస్తే రాజకీయంగా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటస్వామి, రమేష్, పందుల యాకయ్య, మహంకాళి ప్రభాకర్, రావుల అనిల్ రెడ్డి, పాపిరెడ్డి, రాములు, అరుణ్, భార్గవ్, పాషా, అక్బర్, దేవేందర్, యాకయ్య, చంద్రు, మహంకాళి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**జనగామ, మార్చి8 (క్విక్ టుడే న్యూస్):**




జనగామ:తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని కెమిస్ట్రీ భవన్లో అంతర్జాతీయ 116 వ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు తీగల సిద్ధిమల్లయ్య




అధ్యక్షత వహించగా ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకు నడవాలని మహిళా చైతన్యం వెల్లి విరచాలని మహిళలపై వివక్షత రూపుమాపాలని అందుకోసం సమాజంలోని అన్ని తరగతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీనియర్ సిటిజన్స్ యొక్క సమస్యలు వారికి రావాల్సిన సౌకర్యాలను భవిష్యత్తులో మున్సిపాలిటీ పరంగా కల్పించడం కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఇటీవల కాలంలో జనగామ మున్సిపాలిటీలో గెలిచిన కౌన్సిలర్లు మూడో వార్డు జ్యోతి ఏడవ వార్డు కమర్ సాజిద్ 9వ వార్డు కౌన్సిలర్ గుణగంటి వెన్నెల రామకృష్ణ 14 వ వార్డు కౌన్సిలర్ ఆండాలు 19 వ వార్డు కౌన్సిలర్ దోర్నాల అనిత వెంకటేశ్వర్లు గౌరవంగా ఆత్మీయ సత్కరించారు. ఈ కార్యక్రమంలో 18 కౌన్సిలర్ గోపగోని సుగుణాకర్ 25వ వార్డు కౌన్సిలర్ పాముకుంట్ల ప్రసాద్ కుమార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట మల్లారెడ్డి రాష్ట్ర కార్యదర్శి అల్లాడి ప్రభాకర్ వి విజయకుమార్ ఎం మహేందర్ రెడ్డి పకీర్ యాదగిరి రెడ్డి ప్రసాదు ఆరుట్ల శోభ హేమలత క్యాథరిన్ సుకేశుని రాణి తదితరులు పాల్గొన్నారు.